THE ANDHRA PATRIKA-MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథ మాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త
శ్రీ శాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 252 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. శనివారం 15-12-1951 వెల 1 అణా, హాలీ 0-1-2

'రాష్ట్రనిర్మాణంకోసం ఎన్నికలు పూర్తిఅయ్యేవరకూ ఓపికపట్టండి'

మాజీ సంస్థానాధిపతుల పెద్దరికాలు

ఎంత త్వరగాపోతే అంత మంచిదని నెహ్రూ ప్రకటన

కాలంగిర్ (ఒరిస్సా), డిసెంబరు 13: భారతసంస్థానాలనేవాటి మాజీప్రభువుల విశిష్టాధికారాలు ఎంత త్వరగా అంతరిస్తే దేశాని కంతమంచిదని కాంగ్రెసు అధ్యక్షుడు పండితి నెహ్రూ ఇవాళ ఇక్కడ వెల్లడించారు.

సుమారు 75 వేలమంది సమావేశమైన ఒక బ్రహాండసభలో ప్రసంగిస్తూ ఆయన యింకా యిలాఅన్నారు: "ఈమధ్యటి భారతసంస్థానాల ప్రభువులు అనుభవిస్తూవచ్చిన ప్రత్యేక పెద్దరికాలు అంతరించిపోవాలని మా కోరిక. ఈ దేశంలో పెద్దా, చిన్నల మధ్యనూ, ధనవంతులూ, దరిద్రుల మధ్యనూ పెద్ద అంతర ముండరాదని మా కోరిక."

ఎన్నికలకోసమై ఇటీవలనే తాము స్థాపించిన అ. భా. గణతంత్ర పరిషత్తుకు సంబంధించినట్టి ఒరిస్సాలోని కొన్ని చిన్న సంస్థానాల మాజీ ప్రభువులు వేస్తూవున్న ఎన్నికల ఎత్తులను పండిత నెహ్రూ ఘాటుగా ఖండించారు. "చిన్నలైనాసరే, పెద్దలైనా సరే, ఎన్నికలలో పోటీచేయడానికి ఆ ప్రభువులకు సర్వాత్మనా హక్కున్నది. దానినెవరూ కాదనలేరు. కాని, కొందరు చేస్తున్నట్లు, మట్టు మర్యాదలను మీరినపద్ధతులకు గనుక వారు దిగే మాటయితే ఆ విషయం విశిష్టదృష్టిలో గమనింపవలసి వుంటుంది" అని నెహ్రూ అన్నారు.

ఈ గణతంత్ర పరిషత్తు ఇటీవలనే ఒరిస్సాలోని కొన్ని చిన్న చిన్న సంస్థానాలకు చెందిన 16 మంది మాజీ ప్రభువులు ఏర్పాటుచేసిన ఒక రాజకీయపార్టీ. ఈ పరిషత్తుకు అధ్యక్షుడు పాట్నారాజు.

ఆంధ్రులకు ఆచార్య వినోబా ఖవేసలహా

సరిహద్దులు, చెన్నపట్నంపై నాయకుల భిన్నాభిప్రాయాలే ప్రతిబంధకాలని నెహ్రూ పునరుద్ఘాటన

విజయవాడ, డిసెంబరు 14: "ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కోసం, ఎన్నికలు పూర్తిఅయ్యేటంతవరకూ ఓపికపట్టండి" అని ఆచార్య వినోబాభావే ఆంధ్రప్రజానీకానికి సలహాయిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో ముఖ్యంగా, మద్రాసు భవిష్యత్తు, సరిహద్దు సమస్యలపై, ఆంధ్రులలో ఏకాభిప్రాయం లేదనీ, అందువల్ల ఎన్నికలకుముందు ఆంధ్రరాష్ట్ర సమస్యను పరిష్కరింపజాలనని, భారతి ప్రధాని పండితి నెహ్రూ, యిటవల తనతో చెప్పినట్లు, ఆచార్య వినోబాభావే స్వామి సీతారాంగారికి తెలియపరిచారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు, మద్రాసు నగరంపై ఆంధ్రులు హక్కు వదులుకోవాలని సలహాయిస్తే ప్రకాశంగారు వినేమి వల్లకాదని అంటున్నారనికూడా వారి సందర్భంలో సూచించారట. (పి. టి. ఐ.)

తెలంగాణా కమ్యూనిస్టు నాయకుని సలహా

విజయవాడ, డిసెంబరు 14 హైదరాబాదు రాజధాని నగరంగా విశాలాంధ్ర యేర్పడుటకు తొలిమెట్టుగా, తక్షణం ఆంధ్రరాష్ట్రం నిర్మాణం అవసరమని, తెలంగాణా కమ్యూనిస్టు నాయకుడు రావినారాయణరెడ్డిగారు మొన్న బుధవారంనాడు యిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తుఅన్నారు.

ఆంధ్రులు మద్రాసుపై హక్కు వదులుకొని, పరిహారంతో సంతృప్తి పడాలనికూడా వీరు సలహాయిచ్చారు.

దేశంలో, సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో పునరుజ్జీవనం కోసం, యావద్భారతాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలక్రింద పునర్విభజించడం అవసరమని రెడ్డిగారు చెప్పారు.

తెలంగాణా పరిస్థితిగురించి చెబుతూ, కమ్యూనిస్టుపార్టీకి హింసా చర్యలంటే ఎప్పుడూ యిష్టంగాదని అయితే, వర్తకాయ సమస్యా పరిష్కారానికి భారతప్రభుత్వం అవాస్తవికము, ఆదరణ పాత్యముగాని మూరం అనుసరించడంవల్లా దానికి తోడు, ప్రజా ఉద్యమాన్ని అమానుషంగా అణచివేయడానికి పూనుకొన్నందున, తెలంగాణా కమ్యూనిస్టు, హింసాచర్యలకు దిగవలసి వచ్చిందని అన్నారు.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్నే ప్రధాన సమస్యగాకేసి, పర్విరాష్ట్ర నిర్మాణానికి తోడ్పడే అభ్యర్థులకే ఓటిద్దామని, ఆంధ్రులకు రావినారాయణరెడ్డిగారు సలహాయిచ్చారు.

కొరియా యుద్ధ విరమణ చర్చలు

యుద్ధఖైదీల మార్పుపై ప్రతిష్ఠంభన

టోకియో, డిసెంబరు 14: యుద్ధ విరమణసంధి పర్యవేక్షణ, యుద్ధఖైదీల మార్పుసమస్యలు పరిశీలిస్తున్న ఉపసంఘాలు యీరోజున పాన్ ముంజన్‌లో తిరిగి ప్రత్యేకంగా సమావేశమైనవి.

సమితి యుద్ధఖైదీల సంఖ్యకు, కమ్యూనిస్టు యుద్ధఖైదీల సంఖ్యకు చాల తేడావున్నదని కమ్యూనిస్టులు ఈరోజున చెప్పినట్లు సమితిప్రతినిధి ఒకరు ప్రకటించారు. ఇదిమినహాగా తమనిర్బంధంలో సమితి సైనికులు గురించిన ఇతరవివరాలు తెలియపరచడానికి కమ్యూనిస్టులు నిన్న నిరాకరించారు. సమితి సైనికులు వేయేప్రదేశాలలో ఎట్టిపరిస్థితులలో నిర్బంధంలో ఉన్నది తెలుసుకొనకుండా యుద్ధఖైదీలను మార్చుకొనడానికి సమితిఎంతమాత్రము అంగీకరించలేదని సమితి ప్రతినిధులు స్పష్టపరిచారు. సమితి ప్రతినిధులు ప్రశ్నలకు సమాధానంగా యుద్ధఖైదీల విషయంలో జనీవా ఒడంబడికలోని అన్నిషరతులను తాము పాటించవలసిన పని లేదని కమ్యూనిస్టులు చెప్పారు.

యుద్ధఖైదీల మార్పుసమస్య విషయంపై చర్చలుఏవిధంగాపరిణమించేది తెలుసుకొనడానికి కమ్యూనిస్టులు నిరీక్షిస్తున్నారట. ఇందుకే యుద్ధవిరమణ సంధి పర్యవేక్షణపై చర్చలు కొనసాగకుండా కమ్యూనిస్టులు నిరోధిస్తున్నారని సమితిప్రతినిధులు ఆరోపించారు.

నిన్న కొరియాలో రెండుప్రచండమైన విమానయుద్ధాలు జరిగినవి. ఈ సంఘర్షణలలో 18 కమ్యూనిస్టు యుద్ధవిమానాలను కూల్చినట్లు సమితిసైన్యాధికారులు ప్రకటించారు. మరియూడు కమ్యూనిస్టు యుద్ధవిమానాలు కూడా దెబ్బతిని వుండవచ్చునని వారు చెబుతున్నారు. సమితి విమానాలలో ఒకటి మాత్రమే నష్టమయినదట. ఈ పోరాటాలలో మొత్తం 200 జెట్ ఫైటర్ల కు పైగా పాల్గొన్నవి.



నేడే హైద్రాబాద్ సంస్థానానికి పండిట్ నెహ్రూ ఆగమనం

కాంగ్రెస్ అధ్యక్షునకు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి వరంగల్‌లో సన్నాహాలు

సికిందరాబాదు, డిసెంబరు 14:— రెండురోజుల ఎన్నికల పర్యటన పెట్టుకొని కాంగ్రెసు అధ్యక్షులు జవహర్‌లాల్ నెహ్రూ రేపిక్కడికి రానున్నారు.

మొట్టమొదట ఆయన రేపు ఉదయం విమానంలో వరంగల్లులో దిగుతారు. ఆయనకు స్వాగతమివ్వడానికై ముఖ్యమంత్రి వెల్లోడీగారూ, సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు బిందూగారూ ఇవాళే వరంగల్లుకు బయలుదేరి వెళ్లారు.

వరంగల్లులో ఒక బహిరంగసభలో ప్రసంగించిన పిమ్మట పండిత నెహ్రూ విమానమెక్కి వెళ్లి హైదరాబాదుకు 1 గంటకల్లా చేరుకొంటారు. విమానాశ్రయంలో దిగుతూనే, ఆయన పరాసరి 'కింగ్ కోఠీకి' వెళ్లి హైదరాబాదు నైజాముతో కలిసి భోజనం చేస్తారు.

హైదరాబాదులో ఉన్న రెండు రోజులూ ఆయన కుమారి పద్మజా నాయుడు అతిథిగా ఉంటారు.

ఖరేమైదానంలో ఒక బహిరంగ సభయందు ఉపన్యసిస్తారు. సికిందరాబాదులో గాంధీమహాత్ముని విగ్రహాన్ని ఒకడాన్ని ఆవిష్కరిస్తారు. తర్వాతి సాలార్జంగ్ ప్రదర్శనశాలను తెరుస్తారు.

ఇవన్నీ ముగించుకొని ఆటుపిమ్మట ఆయన మధ్యప్రదేశ్‌లోని అశోకాకు వెళ్లుతారు.

ఆయన ప్రయాణమందంతటా ముఖ్యమంత్రీ, సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడూ ఆయన వెంటనంటి వెళ్లుతారు.

(2-వ పేజి చూడుడు)

రష్యా ఆక్షేపణల దృష్ట్యా పశ్చిమ రాజ్యాల నిరాయుధీకరణ పథక సవరణ: కమిషన్ కర్తవ్యనిర్వచన

పారిస్, డిసెంబరు 13: సోవియెట్ ఆక్షేపణలలో కొన్నిటిని అంగీకరించి, వాటికి అనుగుణంగా సవరణచేసిన నిరాయుధీకరణ పథకాన్ని మూడు పశ్చిమ అగ్రరాజ్యాలు ఈరోజున సమితి రాజకీయ సంఘానికి సమర్పించినవి. ఆ పథకంపై చర్చించకుండానే రాజకీయసంఘం సమావేశానికి వాయిదా వేయడమైనది.

అగ్రరాజ్య చతుష్టయ నిరాయుధీకరణ ఉపసంఘం క్రిందటివారం కొనసాగించిన సంభాషణల సందర్భంలో సోవియెట్‌యూనియన్ తెలిపిన ఆక్షేపణలలో కొన్నిటికి అనుగుణంగా పశ్చిమరాజ్యాల పథకంలో మార్పులు చేసినట్లు బ్రిటిష్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆ సవరణలు గురించి అమెరికా ప్రతినిధి ఒకరు ఇలా ప్రకటించారు:— "సమితి నియమించే సంఘానికి నిరాయుధీకరణ సంఘం అనేపేరు పెట్టకూడదని సోవియెట్ ప్రతినిధి వీషిన్‌స్కీ సూచించారు. అట్టిపేరు పెట్టడం వల్ల ఆయుధాలు సాయుధబలాలు తగ్గించడంకాక సంపూర్ణంగా నిరాయుధీకరణ కొనసాగించడమే అపోహ కలుగవచ్చునని ఆయన అభిప్రాయం.

"ఆ సంఘానికి చేసే సూచనల విషయంలో కూడా సోవియెట్ ఆక్షేపణలకు తగినట్లుగా కొన్ని మార్పులు చేయబడినవి. ఆయుధాలను, సాయుధబలాలను తగ్గించడానికి, పరిమితం చేయడానికి తగిన షరతులలో ఒక ఒడంబడిక ముసాయిదా తయారు చేయమని ఆ సంఘాన్ని ఆదేశించడం జరుగుతుంది. అంతేకాక, అటమిక్ ఆయుధాలను నిషేధించి, నిర్మాణ కార్యక్రమాలకై పరమాణుశక్తి వినియోగించడానికిగాను అంతర్జాతీయ కంట్రోలు ఏర్పరచడానికి కూడా ఆ సంఘం ఒడంబడిక ముసాయిదాలో కొన్ని షరతులు చేర్చవలసి ఉంటుంది."

"పశ్చిమరాజ్యాలు మొదట ప్రతిపాదించిన ముసాయిదాలో అటమిక్ ఆయుధాల నిషేధానికి తగిన అంతర్జాతీయ కంట్రోలు ఏర్పరచడం సమితి లక్ష్యాలలో ఒకటి అనిమాత్రమే ఉదాహరించడమైనది. కొత్త ముసాయిదా సవరించి అటమిక్ ఆయుధాలు నిషేధించే విషయమై సమితి నియమించే సంఘం తీయాలనే ఒడంబడిక ముసాయిదాలో ఒకషరతు చేర్చవలసి ఉన్నది. సాయుధబలాలు, ఆయుధాల గరిష్టప్రమాణాలు నిర్ణయించి, నిర్బంధాలు విధించడానికి అవలంబించవలసిన పద్ధతిని కూడా ఆ సంఘం నిర్దేశించవలసి ఉంటుంది. ఈ విధంగా నిరాయుధీకరణ సంఘం కర్తవ్యాన్ని సుస్పష్టంగా నిర్వచించడమైనది. 1952 జూన్ 1వ తేదీలోగా నిరాయుధీకరణ సంఘం తన మొదటి నివేదిక సమితికి సమర్పించాలని కూడా కొత్త తీర్మానంలో సూచించడం జరిగినది."

రంగూన్ రక్షణకై ప్రభుత్వ సన్నాహాలు

విప్లవకారుల ప్రమాదం పెర్పడినట్లు వార్తలు

రంగూన్, డిసెంబరు 13: రంగూన్ నగరానికి విప్లవకారులవల్ల ప్రమాదం ఏర్పడినట్లు నగరమంతటా వార్తలు వ్యాపించటంవల్ల, ప్రభుత్వం రక్షణ సన్నాహాలను బలపరిచింది.

ప్రభుత్వ సైనికులు, సాయుధ సైనికులు కలిసి పదిలోఉన్న పడవలన్నిటినీ గోలించి, 16 మంది సాయుధ వ్యక్తులను పట్టుకున్నారు. స్థానిక రక్షణకై బర్మా పోలీసుపార్టీ ఏర్పాటు చేసిన 'శాంతి గెరిల్లా'ల మని వారు చెప్పుకుంటున్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ విజయారంభం

హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మూడింట 2 వంతులు మెజారిటీ

తిరువాన్కూర్ - కొచిన్‌లో మరొక గెలుపు

న్యూఢిల్లీ, డిసెంబరు 18: దేశవ్యాప్తంగా జరుగుతూ వున్న ఎన్నికలు ఓంప్రథమంగా హిమాచల్ ప్రదేశ్‌లో ప్రారంభమైనవి. నేటితో ఈ ఎన్నికలు పూర్తి అయినవి. కాంగ్రెసుకు అఖండ విజయం చేకూరింది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలోని 36 స్థానాలలోనూ 24 స్థానాలు కాంగ్రెసు పక్షానికి లభించినవి.

మిగతా పన్నెండు స్థానాలలో ఎనిమిదిటి స్వతంత్రులూ, మూడింటికి సోషలిస్టు పార్టీ అభ్యర్థులూ నెగ్గారు. ఒకే ఒకస్థానం షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్‌కు లభించింది. కాంగ్రెస్ ఈ 36 స్థానాలకూ అభ్యర్థులను నిలబెట్టింది. ఒక అభ్యర్థి నామినేషన్ సక్రమంగా లేదని నిరాకరింపబడింది.

కాగా కాంగ్రెస్ పోటీ చేసిన 85 స్థానాలలోనూ 24 స్థానాలను గెల్చింది. ఆఖరి ఎన్నికల ఫలితం నేడు ప్రకటింపబడింది. అది పాంధోల్ నియోజక వర్గానికి చెందింది. ఇక్కడ్నించి ఇద్దరు అభ్యర్థులు ఎన్నిక కావాల్సింది (ఒకటి రిజర్వుడు స్థానం) ఇద్దరూ కె. యం. పి. పార్టీకి చెందినవారే ఎన్నిక అయినవారు.

తిరువాన్కూరు కొచ్చిన్‌లో కాంగ్రెస్‌కు మరొక విజయం

తిరువూర్, డిసెంబరు 18: తిరువాన్కూర్-కొచ్చిన్ అసెంబ్లీకి ఈవేళ మరో ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికఅయినట్లుగా ప్రకటించబడింది ఈ ఎన్నిక వివరాలు ఇవి:

నెయ్యూరా నియోజకవర్గం:- కాంగ్రెసు అభ్యర్థి వి. ఆర్. కృష్ణన్ ఇళుతాకన్‌కు 6037 వోట్లువచ్చాయి సోషలిస్టు అభ్యర్థి కె. కుమారన్‌కు 5500 వోట్లు, సంయుక్త వామపక్ష అభ్యర్థి చక్రపాణివారియర్‌కు 4,809 వోట్లువచ్చాయి.

ఈరకం నియోజకవర్గం:- కాంగ్రెస్ అభ్యర్థి కె. ఏ. కేలాయుధన్‌కు 10,100 వోట్లు వచ్చాయి. సంయుక్త వామపక్ష అభ్యర్థి కుమారన్‌కు 6,818 వోట్లు, పోషలిస్టు అభ్యర్థి కిట్టున్నికి 4,995 వోట్లు, కొచ్చిన్ పార్టీ అభ్యర్థి కృష్ణమీనన్‌కు 1,019వోట్లువచ్చాయి.

రాజస్థాన్‌లో కాంగ్రెస్ విజయం

జయపూర్, డిసెంబరు 18: రాజస్థాన్‌లోని టాంక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి పన్నాలాల్ కాశ్ ప్రజాప్రతినిధుల సభకు పోటీలేకుండా ఎన్నిక అయినట్లు ప్రకటించబడింది. సోషలిస్టు ప్రభ్యర్థి శ్రీమతి రిండా దుర్గాబీ అభ్యర్థిత్వ దరఖాస్తు చెల్లనేరదని తోసివేయబడింది. హైకోర్టులో ఆమె దాఖలుచేసిన పిటిషన్ కొట్టివేయబడింది.

రాజస్థాన్ అసెంబ్లీకి ఇప్పటివరకు ఆరుగురు కాంగ్రెసుఅభ్యర్థులు ఎన్నిక అవాయిరు.

ధాన్యసేకరణ ధర హెచ్చింపులో పక్షపాతం

కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర అభిశంసన

మదరాసు, డిసెంబరు 14: ధాన్యసేకరణధర పెంపకంలో ఇండియా ప్రభుత్వంవారు చూపిన పక్షపాతంకు మదరాసుప్రభుత్వం తీవ్రంగా ఆక్షేపిస్తూ వ్రాసింది.

ఆహారమంత్రి శ్రీ కోట్ విక్టోరియా నేడు విలేకరులతో మాట్లాడుతూ ధాన్యసేకరణధరను కనీసం 10% పెంచాలని ఈప్రభుత్వం కోరినదన్నారు.

మదరాసు ప్రభుత్వం ఇదివరలో 10% పెంచవలసిందనికోరగా అసలు ధర పెంచుటకు వీలులేదంటూనే ఇతర రాష్ట్రాలకు ఎక్కువగానూ, ఈ రాష్ట్రానికి సు. కి 8 అణాలు అంటే 6% మాత్రం ధర పెంచారు.

హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మూడింట 2 వంతులు మెజారిటీ

తిరువాన్కూర్ - కొచిన్‌లో మరొక గెలుపు

న్యూఢిల్లీ, డిసెంబరు 18: దేశవ్యాప్తంగా జరుగుతూ వున్న ఎన్నికలు ఓంప్రథమంగా హిమాచల్ ప్రదేశ్‌లో ప్రారంభమైనవి. నేటితో ఈ ఎన్నికలు పూర్తి అయినవి. కాంగ్రెసుకు అఖండ విజయం చేకూరింది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలోని 36 స్థానాలలోనూ 24 స్థానాలు కాంగ్రెసు పక్షానికి లభించినవి.

మిగతా పన్నెండు స్థానాలలో ఎనిమిదిటి స్వతంత్రులూ, మూడింటికి సోషలిస్టు పార్టీ అభ్యర్థులూ నెగ్గారు. ఒకే ఒకస్థానం షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్‌కు లభించింది. కాంగ్రెస్ ఈ 36 స్థానాలకూ అభ్యర్థులను నిలబెట్టింది. ఒక అభ్యర్థి నామినేషన్ సక్రమంగా లేదని నిరాకరింపబడింది.

కాగా కాంగ్రెస్ పోటీ చేసిన 85 స్థానాలలోనూ 24 స్థానాలను గెల్చింది. ఆఖరి ఎన్నికల ఫలితం నేడు ప్రకటింపబడింది. అది పాంధోల్ నియోజక వర్గానికి చెందింది. ఇక్కడ్నించి ఇద్దరు అభ్యర్థులు ఎన్నిక కావాల్సింది (ఒకటి రిజర్వుడు స్థానం) ఇద్దరూ కె. యం. పి. పార్టీకి చెందినవారే ఎన్నిక అయినవారు.

తిరువాన్కూరు కొచ్చిన్‌లో కాంగ్రెస్‌కు మరొక విజయం

తిరువూర్, డిసెంబరు 18: తిరువాన్కూర్-కొచ్చిన్ అసెంబ్లీకి ఈవేళ మరో ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికఅయినట్లుగా ప్రకటించబడింది ఈ ఎన్నిక వివరాలు ఇవి:

నెయ్యూరా నియోజకవర్గం:- కాంగ్రెసు అభ్యర్థి వి. ఆర్. కృష్ణన్ ఇళుతాకన్‌కు 6037 వోట్లువచ్చాయి సోషలిస్టు అభ్యర్థి కె. కుమారన్‌కు 5500 వోట్లు, సంయుక్త వామపక్ష అభ్యర్థి చక్రపాణివారియర్‌కు 4,809 వోట్లువచ్చాయి.

ఈరకం నియోజకవర్గం:- కాంగ్రెస్ అభ్యర్థి కె. ఏ. కేలాయుధన్‌కు 10,100 వోట్లు వచ్చాయి. సంయుక్త వామపక్ష అభ్యర్థి కుమారన్‌కు 6,818 వోట్లు, పోషలిస్టు అభ్యర్థి కిట్టున్నికి 4,995 వోట్లు, కొచ్చిన్ పార్టీ అభ్యర్థి కృష్ణమీనన్‌కు 1,019వోట్లువచ్చాయి.

రాజస్థాన్‌లో కాంగ్రెస్ విజయం

జయపూర్, డిసెంబరు 18: రాజస్థాన్‌లోని టాంక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి పన్నాలాల్ కాశ్ ప్రజాప్రతినిధుల సభకు పోటీలేకుండా ఎన్నిక అయినట్లు ప్రకటించబడింది. సోషలిస్టు ప్రభ్యర్థి శ్రీమతి రిండా దుర్గాబీ అభ్యర్థిత్వ దరఖాస్తు చెల్లనేరదని తోసివేయబడింది. హైకోర్టులో ఆమె దాఖలుచేసిన పిటిషన్ కొట్టివేయబడింది.

రాజస్థాన్ అసెంబ్లీకి ఇప్పటివరకు ఆరుగురు కాంగ్రెసుఅభ్యర్థులు ఎన్నిక అవాయిరు.

ఇండియా టర్కీ మిత్రత్వ ఒప్పందం

ఇస్తంబూల్, డిసెంబర్ 14: ఇండియా, టర్కీలు నేడిక్కడ శాశ్వత మిత్రత్వ ఒప్పందాన్ని చేసుకున్నవి. భారత రాయబారి సి. ఎస్. ఝా ఇండియా తరఫున ఒప్పందంపైసంతకం చేశారు.

సంప్రతింపులద్వారా బ్రిటన్ ఈజిప్టు తగాదా పరిష్కారావకాశం: పారిసులోముఖ్యచర్చలుజరిగేసూచన

లండన్, డిసెంబరు 18: ఈజిప్షియన్ రాయబారి అబ్దుల్ ఫతే అమీర్ పాషాను ఉపసంహరించడానికి ఈజిప్షియన్ ప్రభుత్వం నిర్ణయించినది. అయినా, వచ్చేవారం పారిస్‌లో ఈజిప్షియన్ విదేశాంగమంత్రి పాలా ఎల్ దీనుపాషాను కలుసుకొనడానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ సంసిద్ధంగా ఉన్నట్లుఇక్కడి అధికార వర్గాలవారు నేటి రాత్రి చెప్పారు.

ఏదైనా ఒక కొత్త మార్గం అనుసరించి, ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదం పరిష్కరించు కొనవచ్చునన్న ఆశాభావంతో ఈడెన్ సాధ్యమైనంత మటుకు ఈజిప్టు ప్రభుత్వంతో రాయబారాలు జరుప గోరుతున్నారని తెలుస్తున్నది. కైరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్‌ను బ్రిటిష్ ఇప్పట్లో ఉపసంహరించడం సంభవం కాదని గోచరిస్తున్నది. బ్రిటిష్ రాయబారి కైరోలో ఎంతకాలం ఉండగలడనేది ఈజిప్టు ప్రభుత్వ వైఖరిపై ఆధారపడి ఉంటుంది. ఇంతవరకు ఈడెన్, పాలాఎల్ దీన్ పాషాల సమావేశానికి ఎట్టి ఏర్పాట్లుజరుగలేదు. బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్, ఈడెన్ వచ్చే సోమవారం, మంగళవారం పారిస్‌లో గడుపుతారు.

ఇక్కడి ఈజిప్షియన్ రాయబారి అమీర్ పాషా కేవలఅపరాధం లండన్ నుండి పారిసుకు బయలుదేరుతున్నారు. యూరోపులోని ఈజిప్షియన్ ప్రభుత్వ ప్రతినిధులు శనివారంనాడు పారిసులో జరిగే సమావేశంలో ఆయనకూడా పాల్గొంటారు.

లండన్‌లోని సౌదీ అరేబియా రాయబారి షేక్ హఫీజ్ వహ్బా ఈరోజున ఆంగ్లో ఈజిప్షియన్ వివాదంపై ఈడెన్‌తో చర్చించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బ్రిటిష్ మంత్రివర్గం నేటి ఉదయం సమావేశమై ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా ప్రస్తుత పరిస్థితిని పరిశీలించినది. ప్రధాని చర్చిల్, ఈడెన్ గత రాత్రి ఈ పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారట.

పాలాఎల్ దీన్ పాషా సంసిద్ధత

పారిస్, డిసెంబరు 18: బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్‌కు కలుసుకుని, ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదాపై చర్చించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు

2-వ పేజీ చూడుడు

బడుగు దేశాల అభివృద్ధికి ప్రత్యేకసమితి నిధి ఏర్పాటు

అగ్రరాజ్యాల ప్రతిఘటనను నిర్లక్ష్యించి సమితి ఆర్థిక సంఘ నిర్ణయం

పారిస్, డిసెంబర్ 13: అగ్రరాజ్యాల ప్రతిఘటనను తోసిపెట్టి ఐక్యరాజ్య సమితిలోని చిన్న రాజ్యాలన్నీ కలిసి, వెనకపడ్డ దేశాల సహాయానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని నేడు ఆర్థిక సంఘంచేత తీర్మానింపజేసినవి. ప్రస్తుత పరిస్థితులలో కొత్త ఆర్థిక పూచీలను తాము భరించలేమని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియాలు ఎంతో గట్టిగా వాదించినప్పటికీ ఈ తీర్మానం నెగ్గింది.

పరిస్థితులు అనుకూలించిన తక్షణమే వెనకపడ్డ దేశాల అభివృద్ధికి నిరాశాలు గానూ, తక్కువ వడ్డీతో అప్పులు గానూ ఆర్థికసహాయం చేసే నిమిత్తం సమితి ఒక ప్రత్యేకనిధిని ఏర్పాటు చేయాలని ఆ తీర్మానం ప్రతిపాదించింది. బర్మా, ఈజిప్టు, యుగోస్లావియా, థిలీ, హ్యూబాలు కలిసి దానిని ప్రతిపాదించినవి. అనుకూలంగా వోటు చెసిన 28 దేశాల్లో ఇండియా, ఇండోనీషియా, ఇరాక్, లెబనాన్, సిరియా, పాకిస్థాన్, సౌదీ అరేబియా, సీరియా, అర్జెంటీనాలు ఉన్నవి.

స్వీడన్, అట్లాంటిక్ ఒప్పందపు రాజ్యాలు, ఇతర కామన్వెల్తుదేశాలు మొత్తం 20 దేశాలు తీర్మానాన్ని ప్రతిఘటించినవి సోవియట్ వర్గ దేశాలు తటస్థంగా ఉన్నవి.

వెనకపడ్డ దేశాల అభివృద్ధికి తాము సహాయ పడదలచినప్పటికీ, ఒక నిధిని ఏర్పాటుచేసే పూచీని వహించదలచిన లేదని అమెరికా ప్రతినిధి అన్నారు. తాము ఇప్పటికే చాలధనాన్ని అందుకోసం వినియోగిస్తున్నందువల్ల కొత్త నిధికి తోడ్పడలేమని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

తనశిరోజములకేదిమంచిదో
ఆ మెకు తెలియును.
మీకు
తెలియునా?
(కేశవర్ధిని వాడినవారిలో ఒకరు
తంపోలో. బ్రహ్మంగుపేయువిది)
తెలియకపోతే ఆమె మార్గము కనుగొనండి ఇప్పటినుండే మీ శిరోజములను కేశవర్ధిని వాడండి. ఈ కేశసంపద సర్వకాలము మీ సొమ్మే అవుతుంది.
క్రమము తప్పకుండ కేశవర్ధిని వాడితే, అది పెంట్రుకల కొనతుదుకు, శాంతిని వృద్ధిపరచుతే కాక, మధ్యవయసు దాటేవరకు తలవెంట్రుకలు నిండుగాను తుమ్మెదరెక్కలవలె నల్లగాను మిగ మిగ వారుచున్నను పుంజేలాగున చేయును.
KESAVARDHINI
SOUTH INDIA CHEMICALS MYLAPORE
కేశవర్ధిని
కేశవర్ధిని వాడి అందమైన కురులను పెంచుకొనండి.

ఆఫీసును చికిత్సకు రు 1/-. ఆపరేషను వైద్యము రు 3/-. ప్రతి మందు అనువత్రి రు 3/-. డా॥ యం. కృష్ణదేవి.
P. O. [illegible] (చిత్తూరు జిల్లా)

పోలీసు డిపార్టుమెంటు
(ఫైర్ సర్వీసు శాఖ)

టెండరు ప్రకటన

ఆంబులెన్సు MDN 741 బహిరంగ వేలం [illegible] గుడివాడ ఫైర్ స్టేషనువద్ద 1951-వ సం॥ డిసెంబరు 21-వ తేదీ ఉదయము 10 గంటలకు బహిరంగ వేలమువేయ బడును. [illegible] తేదీనుండి పొందవచ్చును.

వి. వి. శాస్త్రి,
డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు, మచిలీపట్నం

నోటీసు

రాజమండ్రి ప్రిన్సబ్‌కోర్టు
O. S., No. 114 of 1951

వాదులు:- కావిపాటి రామారాయుడు వగైరా, ప్రతివాదులు:- కావిపాటి [illegible] వగైరా.

యీ నెంబరువార్లు 1టవ ప్రతివాదిని చేసుకున్నట్లు చెప్పే వత్తత్తు [illegible] మొదలయిన పరిహారము [illegible] పై నెంబరున దావా చేయగా 1టవ ప్రతివాదికి నోటీసు అతులు [illegible]గనందున యీ ప్రకటన చేయడమైంది. సదరు దావా ది. 8-1-52 సం॥రం॥ తేదీని పగలు 10 గంటలకు హాజరై మీ అక్షేపణ తెలియపర్చుకోవలెను; లేనియెడల మీ పరోక్షమందు తీర్పునివ్వబడును.

పంపిన [illegible] రాయణ, వాదులకు అడ్వకేటు.
11-12-51 రాజమండ్రి

టెండరు నోటీసు

[illegible]ందుమూలముగా తెలియ పరచునదేమనగా, గుంటూరులోని గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రికి, తెనాలి, ఒంగోలు, చీరాల, బాపట్ల, నరసారావుపేటలలోని గవర్నమెంటు ఆస్పత్రులకు, గురజాలలోని గవర్నమెంటు డిస్పెన్సరీకి, పంగిడిగూడెం, చేబ్రోలు, యీమని, కొల్లిపర, మంచికలపూడి, అమర్తలూరు లలోని ప్రైమరీ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ సెంటర్లకును 1952 ఏప్రిల్ [illegible] తేదీ నుండి 1958 మార్చి 31-వ తేదీ వరకు గల సాలుకు ఆహార వస్తువులు మరియు ఆస్పత్రి సామానులు సప్లయిచేయుటకు టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లు మూసిన పరిచిన టెండరు చేతిలో మెడికల్ ఆఫీసర్ వారికు, [illegible] ఆఫీసువద్ద 1952-వ సం॥. జనవరి 8-వ తేదీ మంగళవారము ఉదయము 10 గంటలకు మొదలు మధ్యాహ్నం 2 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు ఫారములు కావలెను, కావలసిన సామానుల మైదర్యాలు, టెండరు ఫారము రెండు రూపాయలు రు. 1/- రుసుమునున్నవి. [illegible] అమ్మకము మన్నున్ను వెల్లించి, ఆయా మూపరిటెండెంటు, మెడికల్ ఆఫీసర్లవుండి పొందవచ్చును. [illegible] రుసుము మద్రాసులోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో గాని మద్రాసులో గవర్నమెంటువారి ఏ [illegible] మెడికల్ లేదియన్ హెడ్డుకింద చెల్లించి [illegible] చలానను ఫారమును [illegible] చూపించవలెను. అమ్మకము [illegible] ఆయా మూపరిటెండెంటు, మెడికల్ ఆఫీసర్లకు తగినట్లు చెల్లించవలెను.

షరతు:- 1951 సం॥. అక్టోబరు 1-వ తేదీన గాని ఆ తరువాత గాని పొందబడి, తగు సీలు వాటు, సంతకము చేయబడిన టెండరు ఫారములు [illegible] తీసికొటుగాని ఒక [illegible] అట్టేపెట్టుచేయబడిన పరకు పర్తిఫికెటు గ్రూపు కాపీ గాని ప్రతి టెండరుతోను జతపరిచి పంపవలెను.

పి. ఉమాపతి మొదలియార్,
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు,
28-11-1951. గుంటూరు.

COMPETITIVE OFFER!
ALL SWISS WATCHES. Guaranteed 5 YEARS
ALARM TIME PIECE 15/12/-
-DO- SUPERIOR QUALITY 19/-
RAILWAY POCKETWATCH. 9/12/
-DO- SUPERIOR RADIUM 12/-
1 5J. CHROME 26/ R/GOLD 20/- 15J. CHROME 40/- R/GOLD 45/-
2 4J. CHROME 15/9/ SUPERIOR 17/- CENTRE SECOND 18/ R/GOLD 20/-
3 Suitable for both Gents & Ladys 4J. NICKEL 18/ SUPERIOR 20/- CENTRE SECOND 22/8/- R/GOLD 25/-
CALENDAR FREE
YOUNG INDIA WATCH CO
Post Box No 6744 Calcutta 7

గంటల పంచాంగం

ఖర సం॥ మార్గశీర్ష బ॥ ద్వితీయ 1951 సం॥ డిసెంబరు 15 శనివారం
బ॥ ద్వితీయ రా 7-44 ఆర్ద్రి ప 12-28 వర్జ్యం రా 1-54 ల 3-42 వు.
బ॥ తృతీయ డిసెంబరు 16 ఆదివారం
ఆ॥ తృతీయ రా 10-22 పునర్వసు 8-25 వర్జ్యం రా 12-27 ల 2-16 వు

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యిందనిందిక పరవశ, యత్రియమ తన మనంబని కగి మా పౌదలంక నవనేదనమనికి కరాయనము పరమదర్శనకరమం కెంద్.(మహారాజము)

ఖర సం॥ మార్గశీర్ష బ॥ ద్వితీయ
శనివారం

తొలి విజయం

దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలు ప్రథమంగా హిమాచల ప్రదేశ్‌లోనే ప్రారంభం కావడం, అక్కడి ఎన్నికలలో కాంగ్రెస్‌కే ఘన విజయం చేకూరడం ప్రజలు, మిగతా రాష్ట్రాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు తప్పక హర్షించ వలసిన విషయం.

హిమాచల ప్రదేశ్ సర్దార్ పటేల్ నిర్మించిన సమైక్య భారతావనిలో హిమవత్పర్వత పాదాలవద్ద కాశ్మీర్‌కు, ఉత్తర ప్రదేశ్‌కు మధ్యవున్న చిన్న సంస్థాన కూటమి. నవభారత రాజ్యాంగంలో దీన్ని 'సి' తరగతి రాష్ట్రంగా వ్యవహరించి, ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వమే పరిపాలనాధ్వర్యం వహిస్తున్నది. ఎన్నికలంటే ఏమిటో ఎరగని ఈ ప్రదేశ మంతా చిన్నచిన్న సంస్థానాలుగా నిరంకుశ పరిపాలనకింద వుండేది. 1948 ఏప్రిల్ లో హిమాచల ప్రదేశ్ అనే పేరుతో ఏకప్రాంతంగా ఇది అవతరించింది.

దేశం మొత్తంమీద విద్యావ్యాప్తి విషయంలో కేరళ యూనియన్ ఎంతో ముందడుగు వేసిందో, హిమాచల ప్రదేశ్ అంతే వెనుకబడివున్న ప్రాంతం. తగిన రాకపోక సౌకర్యాలు గాని, విద్యావ్యాప్తిగాని లేని పర్వతమయమైన ఈ సంస్థాన కూటమి విస్తీర్ణం 11 వేల చదరపు మైళ్ళు కూడా వుండదు; జనాభా దాదాపు 10 లక్షలు. అంటే దాదాపు ఐదు లక్షల మంది వోటర్లు వున్నారన్న మాట.

నవభారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రాంతీయ శాసన సభకు నిర్ణయించిన మొత్తం 36 స్థానాలలో కాంగ్రెస్‌కు 24, కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీకి 3, షెడ్యూల్డ్ తెగల ఫెడరేషన్‌కు 1, స్వతంత్ర అభ్యర్థులకు 8 స్థానాలు లభ్యమైనవి. మిగతా అభ్యర్థు లందరికీ చేకూరిన స్థానాలకు రెట్టింపు స్థానాలు ఒక్క కాంగ్రెస్‌కే చేకూరినవంటే, హిమాచల ప్రదేశ్‌లో కాంగ్రెస్ నిరాఘాటంగా మంత్రివర్గాన్ని నిర్మించే పదవకాశం ఏర్పడిందన్న మాట. సరిగా ఎన్నికలముందు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ప్రత్యేకంగా అక్కడికివెళ్ళి చేసిన ఎన్నికల ప్రబోధం ఈ విజయ సాధనలో దాలావరకు తప్పక ఉపయోగపడివుంటుంది.

దేశభద్రతను, క్షేమాభ్యుదయాలను కాంక్షించే ప్రతి వ్యక్తీ హిమాచల ప్రదేశ్‌లో లభ్యమైన ఘనవిజయానికి అఖిల భారత కాంగ్రెస్‌సంస్థను, ప్రాంతీయ కాంగ్రెస్ ప్రముఖులను తప్పక అభినందించి తీరవలసిందే. హిమాచల ప్రదేశ్‌లోని దాదాపు ఐదు లక్షల మంది వయోజన వోటర్లలో ఒకలక్ష మందికూడా వోటు చేసినట్లు లేదు. ఇంత స్వల్ప సంఖ్యగల వోటర్లు ఎన్నికలలో పాల్గొన్నప్పటికీ, కాంగ్రెస్‌ను ప్రతిఘటించి రంగంలో నిలిచిన షెడ్యూల్డ్ తెగల ఫెడరేషన్, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, రామరాజ్య పరిషత్తు, హిందూమహాసభ మొదలైన పక్షాల అభ్యర్థులకు తగిన గుణపాఠం నేర్పగలిగారు. హిందూ మహాసభ తరఫున ముగ్గురు అభ్యర్థులు పోటీచేస్తే, ఏ ఒక్కరూ గెలవలేదు; రామరాజ్య పరిషత్తు ఒకేఒక స్థానానికి పోటీచేసి ఓడిపోయింది. షెడ్యూల్డ్ తెగల ఫెడరేషన్ తొమ్మిది స్థానాలకు పోటీచేసి, ఒకేఒక స్థానాన్ని గెలవగలిగింది. కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ తరఫున 18 మంది అభ్యర్థులు పోటీచేస్తే, ముగ్గురు మాత్రమే గెలిచారు. స్వతంత్ర అభ్యర్థులు మాత్రం 8 స్థానాలు గెలవడం విశేషం. కాంగ్రెస్ మొత్తం 36 స్థానాలలోనూ పోటీచేసి, మొదటి ఒక అభ్యర్థి నామినేషన్ను నిరాకరించినందువల్ల, మొత్తం 11 స్థానాలను మాత్రం పోగొట్టుకున్నది.

మిగతా రాష్ట్రాలలో పోటీ చేస్తున్న సోషలిస్టుపార్టీగాని, కమ్యూనిస్టుపార్టీగాని హిమాచల ప్రదేశ్ ఎన్నికలలో పాల్గొనలేదు.

విజయవాడ నియోజక వర్గంలో వివిధ పార్టీల ప్రచారోద్ధృతం

కొన్నిచోట్ల కె. యం. పి. కి స్వతంత్ర అభ్యర్థుల మద్దతు, కృషిక్ పార్టీతో డ్రామాటు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, డిసెంబరు 18: ఆంధ్ర ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు విజయవాడ శాసనసభా నియోజకవర్గంనుంచి తాము పోటీనివిరమించుకున్నామని ప్రకటించటంలో, ఇతర అభ్యర్థులకు కొంత ఉత్సాహమూ గాక చిక్కుకూడా కల్గించింది. శ్రీ కాళేశ్వరరావు, తమ విరమణ మరెవ్వరికీ సహాయంకోసం కాదని స్పష్టంగా చెప్పేశారు—తమ ఓటుసుకూడా ఎవ్వరికీ చేయరట. ఇక్కడ ఎన్నికలప్రచారం జోరుగా సాగుతున్నది. తెల్లవారేటప్పటికీ, గోడలపైన కాటికాయలంతి అక్షరాల్లో ప్రచార రచనలు ఏవాటి కావాటే పుట్టుకొస్తున్నవి. కోడ్లు ప్రక్కనుంచే గోడ లన్నింటిపైనవిధ పార్టీల ప్రకటనలతో నిండిపోతున్నాయి. ఇది నిశ్శబ్ద ప్రచార ప్రదర్శన. ఇంక శబ్దప్రచారం అర్ధ రాత్రిదరకూ ఊరేగింపులు, నినాదాలను అరవటం, కార్లలో శబ్దవిపులీకరణ యంత్రాల్ని అమర్చుకొని ప్రచారం చేసుకుంటూ తిరగటం. ఇవి ఎన్నికల తేదీ సమీపించినకొలదీ ఉధృతమై ఓటర్ల మనస్తత్వాలను పరివర్తన చేయటానికి తోడ్పడుతవి.

విజయవాడఓటర్ల సంఖ్య 72087. పోలింగు సం॥39 ఎన్నికల కేంద్రాలు, 107 బూతులు ఉంటాయి. అలాగే కంచికచర్లకు 60693ఓటర్లు, 35 ఎన్నికల కేంద్రాలు, 94 బూతులు; జగ్గయ్యపేటకు 70714ఓటర్లు, 36 ఎన్నికల కేంద్రాలు, 118 బూతులు. తిరువూరుకు 78794 ఓటర్లు, 58 కేంద్రాలు, 128 బూతులు. బూతుకు ప్రతి అభ్యర్థికి అధమం ఒక్కొక్క ఏజెంటైనా కావాలి. శాసన సభాస్థానాలన్నింటికీ అభ్యర్థులను పెట్టిన పార్టీయొక్క ప్రజాసభ అభ్యర్థికి ఇన్ని బూతులకు ఏజెంట్లు తేలికగా లభిస్తారు. కాని స్వతంత్రంగా నిలచిన వారికి, శాసన సభాస్థానాల్లో తమపార్టీ అభ్యర్థులు లేని ప్రజా సభా అభ్యర్థికి, ఈ ఏజెంట్లను సంపాదించటం చాలా చిక్కు సమస్య. పైగా ప్రజా సభకు మంగళగిరి నియోజకవర్గంకూడా ఉంది. కాబట్టి ప్రతి ప్రజాసభ అభ్యర్థికీ దాదాపు 600 మంది ఏజెంట్లు కావలసి వస్తారు. ఏజెంట్లు లేకుండా ఎన్నికను గడపవలసినదల్లా ఇంతవరకు, గాంధీ సంఘపు అభ్యర్థి శ్రీ గోపరాజు రామచంద్రరావు. వీరు ఓటర్ల జాబితాలకే కొనలేదు- కొనవద్దులోలేదని చెప్తున్నారు. ప్రజాసభ నియోజక వర్గపు ఓటర్ల జాబితా దాదాపు రూ 150 ఖరీదు- మూడుపాలుగడుసుల దస్త్రం అవుతుంది. ప్రతి అభ్యర్థి ఈ జాబితాల వగైరాను కొన్నింటిని తయారుచేసుకొని, ప్రచారం చేసుకొనటం ఎందువల్ల సోషలిస్టు అయిండి ఎన్నికకు ముందుగా ఓటరుపేరు, వరుస సంఖ్యగల చీట్లను గూడా ఆ ఓటర్లకు పంచుతూ ఉంటారు. ఈ చీట్లు స్వీకరించినవారు తమకు ఓటుచేసే వారేనని లెక్కించుకోటం ఆచారమైంది. కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీవారు పార్లమెంట్ నియోజకవర్గానికి అభ్యర్థిని నిలబెట్టినా, వీరికి విజయవాడ మంగళగిరి శాసనసభా నియోజకవర్గాల్లోతప్ప,మిగిలిన మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేరు. కాళేశ్వరరావు జగ్గయ్యపేట తిరువూరు నియోజకవర్గాలనుంచి చేసిన స్వతంత్ర అభ్యర్థులు కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీకి మద్దతు చేస్తారని అనుకుంటున్నారు.అలాగే, కృషిక్ లోక్ పార్టీవారి అభ్యర్థిని విజయవాడ పార్లమెంట్ స్థానానికి నిలుపుతున్నా,విజయవాడ, తిరువూరు శాసనసభానియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టలేదు. కాస్త్రంలో అసలు నియోజకవర్గాల్లో కృషిక్ లోక్ పార్టీకి అభ్యర్థులు ఒకరే అయినట్లు, ఇక్కడ కూడా ఒకటి రెండు నియోజకవర్గాల్లో, ఈ రెండు పార్టీల అండదండా నిలుస్తారనుకొనబడుతున్నవారు ఒకరే అవుతున్నారు. సోషలిస్టులకు విజయవాడ, కంచికచర్ల నియోజకవర్గాల్లో కే అభ్యర్థులున్నారు. ఇతర నియోజకవర్గాల్లోను, పార్లమెంట్ స్థానానికి వీరు కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ అభ్యర్థులనుబలపరుస్తారని తెలుస్తోంది. కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకుమాత్రం అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఉన్నారు. రామరాజ్య పరిషత్తుకు విజయవాడ శాసనసభకు ఒకఅభ్యర్థి, పార్లమెంటుకు మరొకఅభ్యర్థి మినహా మరెవరూ లేరు. మొత్తం విజయవాడ ప్రజాసభస్థానానికి నిలబడుతున్నది 8 మంది (6 పురుషులు, 2 స్త్రీలు); ఇందులో గల శాసనసభాస్థానాలకు 24 మంది (జగ్గయ్యపేట 5, కంచికచర్ల 4 తిరువూరు 8, విజయవాడ 6, మంగళగిరి 6). ఇది కాళేశ్వరరావుగారి అభ్యర్థిత్వంతో కలుపుకుని— వారు విరమించుకున్నా, ఎన్నికల కమిషనర్ పునఃసంహరణను ఆమోదిస్తారో లేదో తెలియదు.

వివిధఅభ్యర్థులు చేస్తున్న ప్రచారాలు కూడా గమనార్హం. ప్రతిపార్టీ విధానం, వారి వారి నాయకులుఇస్తున్న ప్రకటనలద్వారా తెలుస్తూనే ఉంది. స్థానికంగా కొందరిప్రచారం, ఊరిపెద్దల్ని, కులపెద్దల్ని, పలుకుబడిగల మిత్రుల్ని కలవటం మాత్రమే. మిగతావారికి తమహంగుదాట్లుగాక, పెద్ద పెద్ద నాయకులువచ్చి ప్రచారంచేసి పెడ్తూ ఉంటారు. విజయవాడ ఆంధ్రరాజకీయ ప్రధానసగర మవటంవల్ల అన్ని పార్టీలవారు కులుపిధిగా వచ్చి పోతూ ఉంటారు. నిన్న కమ్యూనిస్టు పార్టీ ప్రచారానికి శ్రీ రావి నారాయణరెడ్డి వచ్చి, హైదరాబాదులో కమ్యూనిస్టులు చేస్తున్న ఆందోళన ఏయాపంతాలిచ్చినా, అది ప్రజాపీడనే ముఖ్య కారణం కష్టసాయ పనుస్యేనన్నారు. పల్లాంలో తమ ప్రత్యర్థులకు డిపాజిట్లు గల్లంతు కావటం తప్పదనుని, ప్రస్తుతం పంజాబులో ఏర్పడిన డెమాక్రటిక్ ఫ్రంటు, అభ్యుదయ కౌనుకులు భవిష్యత్తులో కూడా కలిసి ప్రజా శ్రేయస్సుకు కృషిచేయటానికి స్థాపించుకొన్న క్రియాయుతమైన రాజకీయ పక్షమన్నారు. కమ్యూనిస్టులు కొందరు వ్యక్తిగతి దౌర్జన్యాలకుదిగి తప్పులు చేశారని ఒప్పుకున్నారు. చివరకు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోకపోవటం ఏవిధంగాను సమర్థనీయం కాదన్నారు. శ్రీ హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ తమ నియోజకవర్గంలో ప్రచారానికి పాటలు కూడా జోడిస్తున్నారు. ఇదంతా ఆంధ్రోదిత భూమిలో జరుగుతున్నది. ఇద్దరు స్త్రీలను, ఆరుగురు పురుషులు ఈ నియోజకవర్గంలో ప్రతిఘటించటం "అగారక ప్రవర్తన" అని వీరు చమత్కారంగా అంటున్నా, కమ్యూనిస్టేతర అభ్యర్థులంతా "ప్రతీపరాజకీయపక్షాలు ఓటర్లకు అభివృద్ధి మార్గానికి ముఖ్యవిధి సమర్పించారా. పంబల్బూరీకు వస్తూ, నెహ్రూ దోపిడీ అనేక గ్రామాలవద్ద ఆగి, ప్రతిచోటా అయిదేసి నిమిషాలసేపు ఉపన్యాసాలు చేశాడు. గ్రామప్రజలు కేకలతోనూ నుక్కలతోనూ వారినీ, కుటీరపరిశ్రమలను అభివృద్ధిచేయటం అవశ్యకమనీ, నెహ్రూ ఈ ఉపన్యాసంలో పొక్కి చెప్పాడు.

కర్నాటక పర్యటన

కర్నాటకంలో పర్యటించేటప్పుడు నెహ్రూ ధార్వాడ్ కూడా వస్తే అక్కడ బహిరంగసభా వేళలో కొద్దిసేపు ఉపన్యసిస్తాడని తెలుస్తున్నది.

కాంగ్రెస్ సాధించిన మహాత్కార్యాలు: నెహ్రూ వివరణ

ఒరిస్సాలో కాంగ్రెస్‌అధ్యక్షుని ఎన్నికల ప్రచారం

రుర్సాగుడా, డిసెంబరు 13. కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ ఒరిస్సాలో ఈవేళ, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ, "జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు నెగ్గినా నెగ్గకపోయినా సరే, తమకార్యక్రమాన్ని తాము సాధించి తీరుతామనీ, ప్రజాసేవే కాంగ్రెసుకు పరమావధి" అనీ అన్నారు. కాంగ్రెసు అహింసా మార్గాన్ని ఎన్నటికీ విడనాడదని గూడా ఆయన నొక్కి చెప్పారు.

"కేవలం వోట్లు అర్థించటంకోసం నేను యిక్కడికి రాలేదు. దేశ పరిపాలనలో ఒక నూతనాధ్యాయం ప్రారంభం కాబోతున్నది; ఈ తరుణంలో, గడచిన పాల్గు సంవత్సరాల చరిత్రను సమీక్షించి, పరిపాలనా నిర్వహణలో మేము మెరుగుర్చిన కృషు లను సాధ్యాసాధ్యతలను ప్రజలకు విప్పి చెప్పడం నా విధి అని భావిస్తున్నాను. ఇప్పుడు నేనీ పర్యటన చేయడంలో నా ముఖ్యోద్దేశ్యం ఇదే.

కాంగ్రెసు అనేక సమస్యలను పరిష్కరించలేకపోయిందని అంగీకరిస్తాను; కాని ఆ పరిష్కరించలేకపోవటానికి ప్రయత్నలోపం కారణంకాదు; అనుకోని ఆపాంతరాలవల్ల, మనశక్తికి మించిన కారణాలవల్ల ఈ సమస్యలు అపరిష్కృతాలుగానిలిచిపోయాయి.

పోతే, యిక కాంగ్రెసు సాధించినటువంటి కార్యాలలో ముఖ్యంగా చెప్పొక్కవలసింది, జేకే ఏకీకరణ. అన్ని మతాలవారినీ, అన్ని వర్గాలవారినీ తన పతాకచ్ఛాయలక్రింద కాంగ్రెసుకూడా కట్టగలిగింది. దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టటం కాంగ్రెసు సాధించిన రెండో ముఖ్యమయిన కార్యం. ప్రపంచ యుద్ధంవల్లనూ, జేకేవిభజన వల్లనూ, ఆర్థికవ్యవస్థా, పారిశ్రామికవ్యవస్థాబాగా బలహీనమయి, సర్వమూ అవ్యవస్థితంగా వున్నతరుణంలో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు కాంగ్రెస్ కాకమరి ఏ ఇతరప్రభుత్వం అధికారంలోవున్నా, యింతే కంటే యెక్కువ ఏమీ సాధించగలిగేది కాదని నేను నమ్మకంగా చెప్పగలను. ఇంతటి విపరీత పరిస్థితిలోకూడా గుండె నిబ్బరం కోల్పోకుండా కాంగ్రెసు ఈ సమస్యలను స్థయిర్యంతో యెదుర్కొన్నది. ఆర్థికవ్యవస్థను వృద్ధిపైన పునాదులమీద పునర్నిర్మించడానికి కాంగ్రెసు కాబట్టే ఈ మాత్రమైనా కృషి చేయగల్గింది. ఇతర సమస్యలేవీ కాంగ్రెసు పరిష్కరించలేదని అనుకున్నప్పటికీ స్వాతంత్ర్యాన్ని సాధించటం, సంస్థానాలను సంఘటితపరచి తద్వారా ఆ స్వాతంత్ర్యాన్ని సుప్రతిష్ఠితంచేయడం, ఇదికూడా అల్పమైన విషయాలేమీకావు. భారతదేశ ప్రజలందర్నీ ఒకే ఛత్రంక్రిందకు తెచ్చి అందరికీ సమాన పౌరస్వత్వాలు ఏర్పాటు చేయడంఅనేది నిజంగాఒకఅద్భుత కార్యమేఅని చెప్పాలి.

కాంగ్రెసు వ్యవస్థలో అనేక అవలక్షణాలు బలహీనతలు ఉన్నాయనే మాట నేనూ ఒప్పుకుంటాను. ఎన్నికలు పూర్తికాగానే, వీటిని నిర్మూలించడానికి ప్రయత్నించగలమని హామీ ఇస్తున్నాను. ఆరోగ్యకరమైన పక్షులను కాంగ్రెసునుంచి వెడలకుండటం, అవస్థలైన శాసనసభ్యులచేత రాజీనామాలు పెట్టించటం—ఇదికూడా కార్యక్రమంలోని కొన్ని అంశాలు. మన దేశం ఎంతో పెద్దది, మనం ఎదుర్కొంటున్న సమస్యలూ బృహత్తరమైనవి. కాంగ్రెసు కనుక అధికారంలోకివస్తే, ప్రజలు అందరూ తీవ్రంగా కృషిచేయవలసివుంటుందనీ, ప్రభుత్వం మీద భారం తగ్గితే కుటుంబాలు సుఖంగా కూర్చోవాలంటే మదరదనీ ముందుగా హెచ్చరిక చేయగోరుతున్నాను"

గణతంత్ర పరిషత్తుగురించి ప్రస్తావిస్తూ, మూడో సంస్థానాధిపతులుకూడా కలసి నిలబెట్టాల సేతప్ప ఈ పార్టీకి వేరే ఇతర లక్ష్యం ఏమీలేదని నెహ్రూ వివరించాడు.

దారిద్ర్యం, అవిద్య ఇవి రెండూ మన ముఖ్య సమస్యలు. ఈ సమస్యలు రూటులతో తీరవు, ప్రజలంతా కలిసికట్టుగా కృషిచేయటం అవసరం అని నెహ్రూ హెచ్చరించాడు.

స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపిన నాధుపాయ్ పండితనెహ్రూకు 11 వేలరూ, నిధి సమర్పించారా. పంబల్బూరీకు వస్తూ, నెహ్రూ దోవలో అనేక గ్రామాలవద్ద ఆగి, ప్రతిచోటా అయిదేసి నిమిషాలసేపు ఉపన్యాసాలు చేశాడు. గ్రామప్రజలు కేకలతోనూ నుక్కలతోనూ వారినీ, కుటీరపరిశ్రమలను అభివృద్ధిచేయటం అవశ్యకమనీ, నెహ్రూ ఈ ఉపన్యాసంలో పొక్కి చెప్పాడు.

ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు

విజయవాడ, డిసెంబరు 14: భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రరాష్ట్ర కమిటీ, యీ ఎన్నికలలో రాష్ట్ర శాసనసభకు 67 మందినీ, ప్రజాసభకు 10 మందిని అభ్యర్థులను పోటీకి నిలబెట్టినదని, యీ నాళ అధికారికాగా ప్రకటింపబడినది.

రాష్ట్ర శాసనసభకు కిసాన్‌మజ్దూర్ పార్టీకి చెందిన 7 గురు అభ్యర్థులను, కృషిక్‌పార్టీకి చెందిన యిద్దరు అభ్యర్థులను 6 గురు స్వతంత్ర అభ్యర్థులను బలపరచటకు ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించింది.

ప్రజాసభకు నిలచే ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులను, ఒక ఫార్వర్డు బ్లాక్ అభ్యర్థిని పార్టీ బలపరుస్తుంది.

(పి. టి. ఐ.)

నామినేషన్ల ప్రకటన

మదరాసు, డిసెంబరు 14: శాసనసభ తగాదా పిటిషన్ల పందర్భంలో హైకోర్టు జారీచేసిన ఇంజక్షన్ ఉత్తరవు నిన్న రద్దు చేయబడినందున మదరాసు పార్లమెంటుస్థానానికి, వెయ్యి దీపాలు, కాళపేట నియోజకవర్గాల అసెంబ్లీస్థానాలకు పక్రకు నామినేషన్లను ఆయా రిటర్నింగ్ ఆఫీసర్లు యీ నాడు ప్రకటించి అభ్యర్థుల సుత్తులను నిర్ణయించారు.

ప్రకాశం చంద్రమౌళి కోఆపరేటివు స్టోర్సు

రద్దు ఉత్తరువు చెల్లదని హైకోర్టులో దరఖాస్తు

మదరాసు, డిసెంబరు 14: విజయవాడ యందలి ప్రకాశం చంద్రమౌళి కోఆపరేటివుస్టోర్సు రద్దుచేస్తూ సహకార రిజిస్ట్రారు జారీచేసిన ఉత్తరవు చెల్లతిగినదికాదని హైకోర్టులో నిన్న రిట్ దాఖలు చేయబడింది. న్యాయసుబ్బారావుగారు దరఖాస్తును దాఖలు చేసుకొని రిజిస్ట్రారు ఉత్తరవు అమలు జరుగకుండా స్టేఆర్డరు జారీ చేశారు.

ఎన్నికల రోజువారీ ఫలితాలు

	కాంగ్రెస్	సోషలిస్టు	ప్రజాసోషలిస్టు	జనసంఘం	కమ్యూనిస్టు	కృషిక్ లోక్	షెడ్యూల్డ్ కాస్ట్సు ఫెడరేషన్	స్వతంత్రులు	మిగతా పార్టీలు	మొత్తం
పార్లమెంటు										
ప్రజా ప్రతినిధుల సభ	8							3		12
రాష్ట్రశాసన సభలు										
మద్రాసు	3	1				2		1		7
హైదరాబాద్	4									1
మైసూరు	3									4
ఒరిస్సా	5									7
మధ్యప్రదేశ్	3							4		5
ఉత్తరప్రదేశ్										7
వింధ్యప్రదేశ్										3
హిమాచల్ ప్రదేశ్	24		9				1	3		36
బొంబాయి	2									2
బీహారు	2									1
అస్సాం	2									1
వి. వెంకాట్	1									1
హుద్దు										
ఢిల్లీ				1						1
మధ్యభారత్										
పెప్సూ				1						1
సౌరాష్ట్ర	1									1
రాజస్థాన్	6									6
హైదరాబాద్	3	2								5
తిరువాన్కూర్, కొచిన్	6	1								7
భోపాల్	1									1
మొత్తం	75	4	9	2		2	1	15		102

ఈజిప్టు-బ్రిటన్ తగాదా
(1 వ పేజీ తరువాయి)

ఈజిప్టు విదేశాంగ మంత్రి పాలాఎల్ దీక్ పాషా నేడు ఇక్కడ ప్రకటించారు.

లండన్‌లోని ఈజిప్షియన్ రాయబారి అమీర్ పాషాతో క్రిందటి మంగళవారం జరిపిన సంభాషణల సందర్భంలో పారిస్‌లో పాలా ఎల్ దీక్ పాషాను కలుసుకొన గోరుతున్నట్లు ఈడెన్ చెప్పారట. ఈ వార్తను ఇక్కడి బ్రిటిష్ వర్గాలవారు ధృవపరచలేదు. బ్రిటనునుంచి తన కేబిట్ లో క్తప్రతిపాదనలూ చేరలేదని పాలా ఎల్ దీక్ పాషా చెప్పారు.

ఈజిప్టు ప్రమత్వ ప్రకటన

కైరో, డిసెంబరు 18: లండనులోని ఈజిప్షియన్ రాయబారిని ఉపసంహరించడానికి ఈజిప్టు మంత్రివర్గం నిర్ణయించినదని ప్రధాని బహీద్ పాషా నేటిరాత్రి ప్రకటించారు. సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యాలు పాల్గొన్న దురాక్రమణపట్ల నిరసనగా ఈ నిర్ణయం జరిగినదని ఆయన చెప్పారు.

మంగళవారం రాత్రే మంత్రివర్గం సమావేశమై నిర్ణయం తీసుకున్నప్పటికీ అధికారికాజ్ఞా దానిని ప్రకటించడానికి 48 గంటలవరకు వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది. ఈజిప్టు మంత్రివర్గం ఇంకా తీవ్రమైన నిర్ణయాలు తీసుకున్నదని బహీద్ పాషా చెల్లడిచేశాడు:-(1) ఈజిప్టు ప్రజలు ఆయుధధారణ చేయడానికి అనుమతి ఇచ్చే నిమిత్తం తక్షణం ఇంధన సైనికచట్టాన్ని సవరణచేయడము. ఈ సవరణను ప్రభుత్వ దేశాంగశాఖ ఆమోదించవలసి వుంటుంది. (2) లండన్‌లోని ఈజిప్షియన్ ఇంజనీరింగు కార్యాలయాన్ని స్వీట్జర్లాండుకు మార్చడము. (3) దేశంలోని విదేశాలసైన్యాలతో సహకరించేవారికి శిక్షలువిధించే నిమిత్తం కొత్తచట్టాలు చేయడము. (4) ఈజిప్షియన్ గృహాలను బ్రిటిష్ సైన్యాలు నిర్మూలించిన కారణంగా నిరాశ్రయులైనవారికి పునరావాసం కల్పించడము. లండన్‌లోని ఈజిప్షియన్ ఇంజనీరింగు కార్యాలయాధికారులు విదేశీయులను వివాహంచేసుకున్నవారిని ఉపసంహరించి

ఉచితము
కాశ్మీర్ శాలువలు మొదలగు వాటి వివరములతో కూడిన పుస్తకము మీదగో. నీ 284
రంగుఛాయలు స్త్రీపురుషులకు వున్నవి. శ్రీ కాటికి బ్రాయుచి. ప్రత్యుత్తరాలకు 4 అణా. పంపండి. ఈ అడ్రసుకు మీద కుండి వెంటనే వ్రాయండి.
INDIAN BOOK STORES(A.P.M)
Azadnagar, Amritsar.

ఖరీదు 15/- లకు తగ్గించబడినవి



పోస్టేజి ప్యాకింగుకు 5/- అదనం. ప్రతి మూడు దీపాలకు ఒకటి ఉచితం. "బ్రదర్ గాస్ లైట్" మంచి ప్రకాశమైన కాంతినిస్తుంది.
ఈ సౌకర్యం 15 రోజులకు మాత్రమే.
GLOBE WATCH CO.
(A. D) P. Box 6843, Calcutta 7.

50,000 వాచీలు
ఉచితము
* క్రాస్‌వర్డ్సు కాదు
* లాటరీ కాదు
* జూదం కాదు
ఈ గడియారములకు బ్రాయండి.
VIJAYARAJAN WATCH Co,
39, Princess Street,
P. O. Box 23575 Bombay 2
నుంచి తీసిన, మీయిష్టమొచ్చిన ప్రతిచోట పెట్టుట కొరకు.
HVB

అత్యుత్తమ "ఇంద్ర"
గడియారము
పట్టణాలలో మంచి గడియారాలు మరమ్మత్తు చేయుచు ఉన్నాము. 10 సం॥ గ్యారంటీ కలదు. రు. 70/- కోడ గడియారము ఇమ్ముగపిద్ద కిందం దరివద్ద దొరకును.
జలాల్ అండ్ సన్స్
46, రత్తన్ బజార్, మద్రాసు-8.
బ్రాంచి: అబిడ్‌రోడ్డు. హైదరాబాద్(ద.)

మద్రాసు పార్కు ఫెయిర్ & ఎగ్జిబిషన్
ఎన్. ఐ. ఏ. ఏ. గ్రౌండ్సు.
1951 డిసెంబరు [illegible] 1952 [illegible] వరకు కొద్ది స్థాన్పుమాత్రమే మిగిలి వున్నవి. [illegible] ఆకర్షణలు: అలరు. ఆరుమంచిరి మెగిశం. నాట్యం. [illegible] తూ. ఈసారి ప్రత్యేకవిషయము: ఆయిల్ పేంట్. రంగులరాట్నం. పమాసం. మృత్యుకూపం. ఇంకా అనేక [illegible] బొంబాయి ప్రదర్శనములు.
ప్రముఖ ఆరోగ్యశాస్త్రవిద్యుత్సు కీ. పి. [illegible] మున్నగువారి పాల్గొంటున్నవి.
డి. ధైవశిఖామణి [illegible] మూర్, ఎఫ్. సి. ఐ.
బి. ఎం. యూసుఫ్ షాక్, ఫెయిర్ జాయింట్ అసిరిక్ కార్యదర్శులు.
రాయ్ సాహెబ్ డి. పి. [illegible] కంట్రాక్టరు.

వస్తోంది! వస్తోంది!
తెలుగు ఫిల్మ్ లోకంలో తిరిగి ఒక మహాన్ వెలుగు!
కీ. శే. శ్రీ వ్యాయిపతి వారాయణదాసుగారి అకాల్పిత మరణానంతరపలన విలచిలోయి మూగబోయిన ఆంధ్రులు ఎదురుచూచుచున్న
"జీవిత భారతి" వారపత్రికగా
ఎన్నో ఆహ్లాదకరమైన రచనలతోను, [illegible] లతోను, నిశిత విమర్శనలతోను విజ్ఞానపు చిదజల్లే విశేషాలతోను, [illegible] పుట్టించే కార్టూనులతోను, ముచ్చటైన 2 రంగుల ముద్రణతో [illegible] రంగంలోనికి దిగుచున్నది.
క్రొత్తగా : 1 వెల:— రెండణాలు
ఏజన్సీ, తదితర వివరములకు: మేనేజర్, జీవిత భారతి
88, బ్రాంటురోడ్డు, మద్రాసు 6 కి వ్రాయండి.

రోజంతా ఉండే పరిమళ భరితము, పరిమళానికి
కేరళ
సాండల్‌వుడ్ సబ్బు
SANDALWOOD
మద్రాసు ప్రభుత్వము తయారు చేసినది
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోలిపోడ్

పాత్రుడుగారి రసాయనజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ గ్లాండ్స్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిల్లా సాంబయ్య పాత్రుడు అందు బ్రదర్సు
11, దక్షిణ మాడవీధి, పెరంబూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: తిరుచినాపల్లి బ్రాంచి:
7, పారంగపాణికోవిల్, తూర్పువీధి, 12, సెంట్రల్ వీధి, తెప్పకుళం.
P. O.

DHOLE & CO'S
RINGWORM & ECZEMA OINTMENT
CUTA-TONE
FOR CUTS · PAINS · BURNS Etc.
NEEM OINTMENT
FOR ITCHES & SORES
BARNAGORE CALCUTTA.

మద్రాసులో ఆంధ్రుల స్థితి

జస్టిస్ సత్యనారాయణ రావుగారి ఆవేదన

ఆంధ్రులసర్వతోముఖాభివృద్ధికి రామమూర్తిగారి సూచనలు

మదరాసు, డిసెంబరు 14: "స్వేచ్ఛ, సంపద లేనిదే విజ్ఞానం అభివృద్ధికాదు. స్వేచ్ఛ కావాలంటే సంపూర్ణము, సగౌరవము అయిన ఆంధ్ర రాష్ట్రం కావాలి. నదులుమీద రిజర్వాయర్లు నిర్మించి పరిశ్రమలను, విద్యుచ్ఛక్తిని అభివృద్ధిచేస్తే సంపద వస్తుంది. స్వేచ్ఛకు ఆంధ్ర రాష్ట్రము, సంపదకు కృష్ణాగోదావరీనదీ ప్రాజెక్టుల నిర్మాణం జరగాలని" శ్రీ శొంఠి రామమూర్తి గారు నిన్న సాయంత్రం వై. యం. సి. ఎ. ఆంధ్ర విజ్ఞాన పరిషత్ ప్రారంభ సభకు అధ్యక్షతవహించి అన్నారు.

డా॥ శ్రీ పి. సత్యనారాయణరావు గారు పరిషత్‌ను ఉపక్రమించారు. శ్రీ కిరుకు పోమేశ్వరదత్తుగారు స్వాగతమిచ్చి పరిషత్ వివరికను సమర్పించారు.

ప్రార్థనానంతరం శ్రీ సత్యనారాయణరావుగారు విజ్ఞానం అంటే ఏమిటి, విజ్ఞాన సమపార్జన మార్గాలేవి, యువకుల కర్తవ్యం ఏమిటి అనే విషయాలపై ప్రసంగిస్తూ ఇల్లా అన్నారు:

